స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

మరిపెడ : పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మరిపెడ/కురవి/డోర్నకల్, జూన్ 19 : పలు మండలాల్లో గురువారం స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహించారు. మరిపెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో 13మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో అనితాదేవి తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అనంతరావు, స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు రాజకుమారి, రాంబాబు, స్వప్న, రమ, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, కురవిలోని జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ఎంపిక పోటీలో 11 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కురవి, సీరోలు ఎంఈవోలు బాలాజీ, లచ్చిరాంనాయక్ తెలిపారు. హెచ్ఎం వాహీద్, మేక దామోదర్‌రెడ్డి, పీఈటీలు రాగం వీరభద్రం, ఐనాల సురేశ్, జ్యోతి, కాశీనాథ్, కమల్‌కిశోర్, సునీల్, భారతి పాల్గొన్నారు. డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన పోటీల్లో ముగ్గురు విద్యార్థులు బానోత్ జస్వంత్, జర్పుల జస్వీన్ నాయక్, బోడ దుక్షిత ఎంపికైనట్లు పీఈటీ రవి కుమార్ తెలిపారు. వీరంతా ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.

కేజీబీవీల్లో అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నర్సింహులపేట/దంతాలపల్లి/నెల్లికుదురు/తొర్రూరు, జూన్ 19 : నర్సింహులపేట మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎంఎల్‌టీ సబ్జెక్టు బోధించేందుకు గెస్టు ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రామ్మోహన్‌రావు తెలిపారు. కేజీబీవీలో ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ ఒకేషనల్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్‌టీ) కోర్సును ప్రారంభించినట్లు తెలిపారు. గెస్టు ఫ్యాకల్టీగా మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, పీజీలో బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ జెనెటిక్స్, ఎంబీబీఎస్, పీజీడీ, క్లినికల్ బయో కెమిస్ట్రీ, ఎండీ పాథాలజీ, బీహెచ్ఎంఎస్ అర్హత ఉండాలని సూచించారు. ఆసక్తిగల వారు ఈ నెల 21న సాయంత్రం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తు అందజేయాలని తెలిపారు. అలాగే, దంతాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బోధించేందుకు అధ్యాపకుల కోం దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకధికారి స్వర్ణలత తెలిపారు. హిందీ, ఇంగ్లిష్ బోధించేందుకు బీఎడ్ పూర్తి చేసి టెట్ క్వాలిఫై అయిన వారు అర్హులని పేర్కొన్నారు. అలాగే, నెల్లికుదురు కేజీబీవీలో పీజీ సీఆర్టీ అగ్రికల్చర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. కాలేజీలో ఈ ఏడాది నుంచి ఇంటర్‌లో అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్(ఏసీపీ) కోర్సును ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. దీనికి ఎమ్మెస్సీ అగ్రికల్చర్ లేదా బీఎస్సీ అగ్రికల్చర్ చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 20, 21తేదీల్లో కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని కేజీబీవీలో కూడా అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు బోధించేందుకు తాత్కాలిక ప్రాతిపదికన మహిళా అధ్యాపకురాలి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి బీ శైలజ తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 21లోపు దరఖాస్తు అందజేయాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయుంచుకొని **వాంకుడోత్ రవినమూర్**, S/o: **జేత్య, వయస్సు** : 41సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 1-79/T1, పీర్యాతండ, జి.పి. బుర్కితండ, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : చిల్లంచర్ల రెవిన్యూ బుర్కితండ గ్రామపంచాయితీ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోగల బుర్కితండ గ్రామపంచాయితీ పరిధిలో గల పీర్యా తండ లోని డోర్ నెం. 1-79/T1 (అసెస్మెంట్ నెం. 854)నకు సంబంధించిన RCC కప్పుతో గల గృహ నిర్మిత విస్తీర్ణం. 110.00 చ॥ఫీట్లు మరియు G.I. Sheet కప్పుతో గల గృహ నిర్మిత విస్తీర్ణం 210.10 చ॥ఫీట్లు గృహముతో సహా మొత్తం స్థల విస్తీర్ణము 483.00 చ॥గ॥లు సమము 403.85 చ॥మీ॥లు ఇందులో నల్లా, కరెంట్ మీటర్, లాట్రిన్, బాత్రూమ్ సదుపాయాలు కలవు. అన్నియు స్వంత గోడలు, **డాక్యుమెంట్ నెం.5951/2025**, గల ఆస్తికి హద్దులు : **తూర్పు**: వాంకుడోతు బీమ్లు గారి భూమి మరియు గృహము, **పడమర**: వాంకుడోతు శ్రీను గారి గృహము, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : దిగజెర్ల ముంలీ గారి భూమి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

BUSINESS OFFER

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

CHANGE OF NAME

I, **NANEVENI SWARUPA, D/o. RAJU** R/o H.No. 5-12/A, Roheer Village, Eturnagaram Mandal, Mulugu Dist.-506165. Solemnly declared that I have changed my name from **KAGITHA SARITHA, W/o. MOGALI** to **NANEVENI SWARUPA, D/o. RAJU** for all future purposes.

CHANGE OF NAME

★I, **Fathima Begum, W/o. Mohammed Akheel Ahmed,** R/o: H.No. 11-23-2192, Teachers Colony, LB Nagar, Warangal Dist-506002, T.G. Have Changed my Minor Daughter name from **AYESHA HIBA** to **AYESHA HUDA D/o. MOHAMMED AKHEEL AHMED** for all future purposes.
NTW-000

★I, **MOHAMMADI BEGUM** W/o **MOHAMMED SALEEM** R/o 15-4-479, Papaiahpet Chaman, Warangal-506002. Solemnly declared that I have changed my name from **MAHAMMADI BEGUM** to **MOHAMMADI BEGUM** for all future purposes.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బరితెగిస్తున్న లంచావతారులు

- ఏసీబీ రైడ్స్ జరుగుతున్నా వణుకు లేదు
- అవినీతి అంటేనే చట్టంగా మారుస్తున్నారు
- జిల్లాలో పలు శాఖల అధికారుల తీరు

మహబూబాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో కొందరు అధికారులు అవినీతిని చట్టంగా మారుస్తున్నారు. మేము చేసేదే కరెక్ట్ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల నుంచి ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తున్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతోమంది అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకొని జైలుకు తరలించినా వారిలో మార్పు కనిపించడం లేదు. అంతేకాకుండా లంచం ఒక హక్కుగా భావించి, ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2018లో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న కమలాకర్ ఒక భూమి సెంటిల్‌మెంట్‌లో రూ.14వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కాడు. 2019లో జిల్లా సంక్షేమ అధికారిగా విధులు నిర్వర్తించిన రావూరి రాజు ఒక వార్డెన్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా వలవేసి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే సంవత్సరంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉన్నతాధికారి, ఒక చిరు ఉద్యోగిపై అవినీతి ఆరోపణలు తీవ్రంగా వచ్చాయి. వీరిపై రైడ్స్ కొనసాగుతాయని తీవ్రంగా ప్రచారం జరుగుతున్న క్రమంలోనే అప్పటి కలెక్టర్ వీరిని ప్రభుత్వానికి సరెండర్ చేసి, మరో ఇద్దరు ఉద్యోగులపై వేటు వేశారు. 2020లో పరిశ్రమల శాఖ జిల్లా అధికారి వీరేశం ఒక పరిశ్రమకు సంబంధించిన ఫైల్ క్లియరెన్స్ విషయంలో డబ్బులు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. 2021 లో నర్సింహులపేట ఎంపీడీవో రూ.35 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. 2022లో జిల్లా ఆడిట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన వెంకటేశ్వర్లు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికాడు. 2023లో సబ్ రిజిస్ట్రార్ తస్లీమాతో పాటు ఆమె అనుచరుడు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. గత ఏడాది మేలో జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డీటీవో గౌస్ పాషా అసిస్టెంట్ పర్సనల్ డ్రైవర్ వద్ద, ఏజెంట్ల వద్ద భారీగా నగదు పట్టుబడింది. ఈ ఏడాది జనవరిలో ల్యాండ్ అండ్ సర్వే విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని కూడా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని జైలుకు తరలించారు. అలాగే, మార్చిలో డీటీవో గౌస్ పాషాకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణతో నాలుగు చోట్ల తనిఖీలు నిర్వహించి, అతడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. తాజాగా ఈ నెల 18న విద్యుత్ శాఖ ఎస్ఈ నగేశ్ తన ఇంటిలో ఒక కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ.80 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

ఏసీబీ అయితే మాకేంటి..?

జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు, సిబ్బంది అవినీతిలో బరి తెగిస్తున్నారు. నిత్యం ఎక్కడో అక్కడ ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నా లంచావతారుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదు. ఎక్కడో పక్క శాఖపై దాడులు చేస్తే మాకేంటి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కాగా, జిల్లాలో కొన్ని శాఖలపై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా నజర్ వేసినట్లు అధికారులు గుసగుసలాడుకోవడం కోసమెరుపు.

వెంకన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

గూడూరు, జూన్ 19 : మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికుడు కొమ్ముల వెంకన్న గురువారం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. వెంకన్న మృతదేహానికి నివాళులర్పించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మాజీ వైస్ ఎంపీపీ అరె వీరన్న, నాయకులు కాల్సాని వేణుమాధవ్ రెడ్డి, రహీం, వాంకుడోత్ కరార్‌సింగ్, బోడ ఎల్లయ్య, రామ్మూర్తి, శ్రీహరి, రాంచందర్, నీలం వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒకరి మృతి

డోర్నకల్, జూన్ 19 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై గడ్డం ఉమ కథనం ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహబూద్‌పేటకు చెందిన పేరం విజయ్‌కుమార్ (45) ఈ నెల 17న బంధువులతో కలిసి ఆటోలో కురవి ఆలయానికి వచ్చాడు. దర్శనం చేసుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో మన్నెగూడెం వద్ద ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న విజయ్ కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా, ఆయన చెల్లి భద్రమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరిని 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వం దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం జగ్గయ్య పేటకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ విజయ్ కుమార్ మృతి చెందాడు. మృతుడి చెల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేసులున్నాయని బెదిరించి రూ.1.22లక్షలు స్వాహా

ఉపాధ్యాయుడిని మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

మహబూబాబాద్ రూరల్, జూన్ 19 : కేసులున్నాయని ఫోన్‌లో బెదిరించి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.22లక్షలు కాజేశారు. టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణ కేంద్రానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, నీ ఆధార్ కార్డును ఎవరో వాడుకుని సిమ్ నెంబర్లు తీసుకున్నారని, వాటిపై కేసు కూడా అయిందని చెప్పాడు. బెంగుళూర్ అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, అరెస్ట్ వారెంట్ ఇష్యూ అయిందని బెదిరించారు. మీ కేసులు పోవాలంటే సుప్రీంకోర్టు నుంచి క్లియరెన్స్ అవసరం ఉందని, అందుకు ఖర్చవుతుందని మాయమాటలు చెప్పి రూ.1.22లక్షలను ఫోన్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. తర్వాత మోసపోయినట్లు గుర్తించిన ఉపాధ్యాయుడు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

శాంతి భద్రలకు విఘాతం కలిగించవద్దని టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో పట్టణంలోని రౌడీ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు చేసినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర చరిత్ర ఉన్న వారు మళ్లీ నేరానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణగా మెలగాలని సీఐ సూచించారు.

'ఏజన్సీలో గిరిజనేతరులకు సంక్షేమ పథకాలు ఇవ్వొద్దు'

గంగారం జూన్ 19 : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు సంక్షేమ పథకాలు మంజూరు చేయవద్దని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో అన్ని రకాల హక్కులు ఉన్న ఆదివాసీలకే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ఎమ్మెల్యే మురళీనాయక్‌ను నిలదీసిన నైనాల గ్రామస్తులు

నెల్లికుదురు : నైనాల గ్రామంలో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను నిలదీస్తున్న బాధితులు

నెల్లికుదురు, జూన్ 19 : మండలంలోని నైనాల గ్రామంలో సీసీ రోడ్లు వేయడంతోపాటు అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే మురళీనాయక్‌ను నిలదీశారు. మండలంలోని నైనాల, నల్లగుట్ట తండా, జామతండా, కాచికల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నైనాల గ్రామంలో పాల్గొన్న ఆయనను గ్రామస్తులు నిలదీశారు. గ్రామంలో సీసీ రోడ్లు వేయాలనిపలుమార్లు చెప్పినా పట్టించుకోవడం ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అలాగే, గ్రామంలో ఎమ్మెల్యే పర్యటనపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీపాల్‌రెడ్డికి సమాచారం ఇవ్వకపోవడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, తహసీల్దార్ నరేశ్, ఎంపీవో పద్మ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలకు సౌకర్యాలు కల్పిస్తాం

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని మెడికల్ కళాశాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. స్థానిక అధికారులతో కలిసి కళాశాల భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వసతి గృహాలు, మంచి నీటి సౌకర్యం, ల్యాబ్‌లను వెంటనే అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. ఈ నెల 23న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

న్యాయం చేయాలని బాధితుల ఆందోళన

మహబూబాబాద్ రూరల్ : దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 19 : సీరోలులో వల్లపు కృష్ణను అతడి తమ్ముళ్ల నరికి హత్య చేయగా గురువారం ఉదయం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో మృతుడి భార్య, కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో చేరుకుని దవాఖాన ఎదుట ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతో దవాఖాన ఏరియాలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే టౌన్ పోలీసులు చేరుకుని బాధితులతో మాట్లాడి, న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి వారిని పంపించారు.

ఐదుగురిపై కేసు నమోదు

కురవి : బుధవారం జరిగిన కృష్ణ హత్య ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై నగేశ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సీరోలు గ్రామానికి చెందిన వల్లపు లింగన్న భూమిని కొడుకులకు సమానంగా పంచి ఇవ్వలేదనే కోపంతో అతడి రెండో భార్య కుమారులైన వల్లపు నరేశ్, వల్లపు మహేశ్, నరేశ్ భార్య సౌందర్య, వల్లపు లింగన్న రెండో భార్య నర్సమ్మ, నున్న వీరన్న కలిసి లింగన్న మొదటి భార్య కొడుకు వల్లపు కృష్ణను బుధవారం కత్తితో నరికి, కర్రలతో కొట్టి హత్య చేశారు. ఈ మేరకు మృతుడి తండ్రి వల్లపు లింగన్న ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శిఖం భూమికి ట్రెంచ్ ఏర్పాటు చేయాలి

గార్ల, జూన్ 19 : పెద్ద చెరువు శిఖం భూమికి శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 766 ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూమిని కబ్జా దారులు నుంచి రక్షించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బావులు తీసి, మోటర్లు బిగించినట్లు తెలిపారు. కబ్జా అయిన భూమిని స్వాధీనం చేసుకుని, హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, రైతులు వీరభద్రం, శ్రీను, పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని ప్రారంభించాలి

చిన్నగూడూరు, జూన్ 19 : నూతనంగా నిర్మించిన మేఘ్యా తండా పంచాయతీ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బాదావత్ సురేశ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం 500 జనాభా ఉన్న ప్రతి తండాను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసి, పల్లెల సమగ్రాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. మేఘ్యాతండాలో సుమారు రూ.12లక్షలు వెచ్చించి, పంచాయతీ భవనాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. సరైన వసతులు లేనిపాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చి, పాత భవనంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కొనసాగించాలని కోరారు.

ఆర్టీసీ ప్రత్యేక యాత్ర బస్సులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 19 : ఆర్టీసీ నుంచి ప్రత్యేకంగా యాత్ర బస్సులను నడుపుతున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం డిపోలో యాత్ర బస్సుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచారామాలకు రెండు రోజుల డీలక్స్ బస్సు ప్యాకేజీ ఉందని, ఒక్కొక్కరికి రూ.1,700 చార్జి ఉంటుందని తెలిపారు. అలాగే, నాగార్జున సాగర్, మాచర్ల, శ్రీశైలానికి రెండు రోజులకు రూ.1,800, వేములవాడ, కొండగట్టు, ధర్మపురికి ఒక రోజు రూ.900 టికెట్ ధర ఉన్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పాపిరెడ్డి, శంకర్, ఎండీ నబి పాల్గొన్నారు.

'ఆరోగ్య మిత్ర' జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బేతి వెంకటేశ్వర్లు

గార్ల, జూన్ 19 : ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సామాజిక వేత్త బేతి వెంకటేశ్వర్లు గురువారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పద్మశాలి సంఘం సభ్యులు అభినందించారు.

రాత్రి వేళ చెరువు మట్టి అక్రమ రవాణా

- అనుమతుల పేరుతో బట్టీలకు తరలింపు
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

పెద్దనాగారం ముత్యాలమ్మ చెరువులో రాత్రి వేళ రేగడి మట్టిని తోడుతున్న జేసీబీ

నర్సింహులపేట, జూన్ 19 : అనుమతుల పేరుతో చెరువు మట్టి రాత్రుళ్లు అక్రమంగా తరలిస్తున్నారు. అయినా సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బుధవారం రాత్రి మండలంలోని పెద్దనాగారం ముత్యాలమ్మ చెరువు నుంచి జేసీబీతో ట్రాక్టర్లలో రేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. అయితే, ఇటుక బట్టీలకు వందల ట్రిపులకు అనుమతి తీసుకుని వేల ట్రిప్పుల్లో చెరువు మట్టిని రాత్రి తరలిస్తుండగా రైతులు గొడవకు దిగినట్లు సమాచారం. చెరువును కాపాడాల్సింది పోయి, కాసులకు కక్కుర్తి పడి, అక్రమ అనుమతులు ఇచ్చి నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కుంటలో ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వడంతో పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి వేల ట్రాక్టర్లతో చెరువు మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. కాగా, దీనిపై ఇరిగేషన్ డీఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ ముత్యాలమ్మ చెరువు రేగడి మట్టి తోలుకునేందుకు ఈఈ అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో మట్టి తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిక